క్లుప్తంగా

ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడికి అవార్డు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు గూడూరు మల్లారెడ్డికి 'ఉపాధ్యాయ రత్న' అవార్డును హైదరాబాద్‌లోని జగతి ఆర్ట్స్ సంస్థ రెండు రోజుల కిందట ప్రదానం చేసింది. దీంతో శుక్రవారం తోటి ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.

వైద్యవిద్యార్థికి సన్మానం

మహాముత్తారం: మండల కేంద్రానికి చెందిన కొండ తేజ ఇటీవల నాగర్‌కర్నూల్ ప్రభుత్వ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించడంతో ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, ఉపాధ్యాయులు సంయుక్తంగా తేజతో పాటు అతని తండ్రిని శాలువాలతో సన్మానించారు. అనంతరం చదువుల ఖర్చు నిమిత్తం కొంత ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎంపీడీఓ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇంటి గోడ

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం మెట్‌పల్లిలో వర్షానికి శనిగరం శంకరమ్మకు చెందిన ఇంటి గోడ కూలింది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి ఇంటిగోడ కూలడంతో ప్రమాదం తప్పింది. గోడ కూలిన విషయం తెలియడంతో కార్యదర్శి మంజూర్ వచ్చి పరిశీలించారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితురాలు వేడుకుంది.

అంకిత భావంతో పనిచేయాలి

కన్నాయిగూడెం: ఏజెన్సీలో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, అధికారులు విధులపై అంకిత భావంతో పని చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ క్రాంతికుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యశాల పరిసరాలను పరిశీలించారు. ఆనంతరం వైద్యశాలలో రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలో సిబ్బంది హాజరు పట్టికను, రికార్డులను తనిఖీ చేశారు. వైద్యశాలకు రోజుకు ఎన్ని ఫీవర్ కేసులు వస్తున్నది సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. బుట్టాయిగూడెంలో దోమల మందు స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు.

జిల్లా కమిటీ ఎన్నిక



భూపాలపల్లి రూరల్: ఉపకులాల హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ కమిటీ రాష్ట్ర నాయకులు స్వామి తెలిపారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని దేవి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా గడ్డం ప్రసాద్ (చిందు), ఉపాధ్యక్షుడిగా గడ్డం వెంకటేశ్వర్లు(చిందు), చిలుక శేఖర్ (ముష్టి), కన్నెకంటి అమరేందర్ (డెక్కలి), గడ్డం కనుకయ్య(చిందు), గడ్డం కరుణాకర్ (చిందు), ప్రధాన కార్యదర్శి భానాల శ్రీనివాస్ (డెక్కలి), సహాయ కార్యదర్శిగా చిలుక భిక్షపతి (ముష్టి) తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఉపకులాలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాల్సి ఉందని రాష్ట్ర నాయకులు స్వామి తెలిపారు.

పలిమెలలో మెడికల్ క్యాంప్

పలిమెల : అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మండల కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ రఘురాం ఆధ్వర్యంలో గ్రామస్తులకు శుక్రవారం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. శిబిరంలో గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మలేరియా, డెంగీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం డ్రై డే సందర్భంగా గ్రామంలోని ఇండ్లలోని డ్రమ్ములు, కుండల్లో, డబ్బాలలో చాలా కాలం నుండి నిల్వ నీటిని ఖాళీ చేయించి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘురాం మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జవ్వాజి పుష్పలత, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రమోహన్, సుధాకర్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

ఎకో ఫ్రెండ్లీ వినాయక ప్రదర్శన

మహదేవపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎకో ఫ్రెండ్లీ వినాయక ప్రదర్శన చేశారు. వృక్షశాస్త్ర అధ్యాపకురాలు టీ.రజిత ఆధ్వర్యంలో విద్యార్థినులకు మట్టి వినాయకులను సహజసిద్ధ రంగులతో తీర్చిదిద్ది పూజకు ఉపయోగించే 21 రకాల మొక్కల ఆకులు(పత్రులు) ప్రదర్శించి వాటి ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. మట్టి గణపతిలతో పర్యావరణ సమతుల్యాన్ని కాపాడవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, లైఫ్ సైన్స్ విభాగాధిపతి రాజు, శ్రీనివాస్, రమేష్, రాజేందర్, పరుశురాములు, మున్నయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



ఎకో ఫ్రెండ్లీ వినాయకులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

పారిశుద్ధ్య నిర్వహణ



పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఆంజనేయులు

మహాముత్తారం : గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి అంటువ్యాధులు రాకుండా ఉండేందుకు ముందస్తు చర్యలో భాగంగా శుక్రవారం మహాముత్తారం గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ వార్డుల్లో నీళ్లు నిలిచిన ప్రాంతాల్లో సర్పంచ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. నీటి నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేశారు. కార్యక్రమాన్ని ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు పర్యవేక్షించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి వేణు, సిబ్బంది ఉన్నారు.

అంకుషాపూర్‌లో పోషణమాస వారోత్సవాలు

టేకుమట్ల: మండలంలోని అంకుషాపూర్ గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో శుక్రవారం పోషణమాస వారోత్సవాలు నిర్వహించినట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరోజన తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ బాలింతలు, గర్భిణులు, పాఠశాల హెచ్ఎం సాంబయ్య, అంగన్‌వాడీ టీచర్ తోట భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



పోషణమాస వారోత్సవాల్లో పాల్గొన్న సూపర్‌వైజర్ సరోజన

ఒంటికాలిపై నిలబడి నిరసన



ఒంటికాలిపై నిల్చొని నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

భూపాలపల్లి అర్బన్: విద్యాశాఖలో పని చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ఒంటికాలిపై నిల్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత చిత్రపటాలకు పూజలు చేసి వెంటనే తమను రెగ్యులరైజ్ చేయాలని వేడుకున్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు రాజు, లక్ష్మీనారాయణ, కావ్య, సుదర్శన్, సంపత్, ప్రసాద్, కుమార్, హరీష్, సతీష్, తిరుపతి, రాజయ్యలు పాల్గొన్నారు.

రాజేందర్‌రెడ్డికి కన్నీటి వీడ్కోలు

- అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకుల వేధింపులతోనే కార్యదర్శి ఆత్మహత్య
- కుటుంబ సభ్యుల ఆరోపణ..
- పలువురిపై ఫిర్యాదు

మొగుళ్లపల్లి: అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకుల వేధింపులే ఓ పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్యకు దారితీసింది. దీంతో పలువురి ప్రజాప్రతినిధులపై మృతుడి బంధువులు దాడికి దిగారు. ఈ ఘటన మండలంలోని పర్లపల్లిలో చోటు చేసుకుంది .గ్రామస్తుల కథనం ప్రకారం పర్లపల్లికి చెందిన అబ్బు రాజేందర్ (38) టేకుమట్లలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. ఆయనను పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు వేధింపులకు గురిచేశారు. అంతటితో ఆగకుండా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా వారు మందలించారు. దీంతో రాజేందర్ మనస్తాపానికి గురై బుధవారం ఆత్మాహత్యయత్నానికి పాల్పలడ్డాడు. చికిత్స పొందుతూ వరంగల్ ఎంజీఎంలో మృతి చెందాడు.రాజేందర్ మృతికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులే కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. రాజేందర్ మృతికి కారకులైన ఆరుగురిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది...రాజేందర్ మృతికి కారణమైన వారి కఠినంగా శిక్షించాలని కుటుంబసభ్యులు, పంచాయతీకార్యదర్శులు కోరుతున్నారు...

సర్పంచ్, ఎంపీపీపై దాడి....

రాజేందర్ మృతదేహన్ని అంత్యక్రియల కోసం ఆయన స్వగ్రామమైన పర్లపల్లికి తీసుకొచ్చారు. అంత్యక్రియలకోసం మృతదేహన్ని తీసుకువెళ్తున్న క్రమంలో అక్కడికి టేకుమట్ల ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, సర్పంచ్ సరోత్తంరెడ్డి చేరుకున్నారు. వారిని చూసిన మృతుని బంధువులు రాజేందర్ మృతికి మీరే కారణమంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ దాడికి దిగారు. దాడిలో ఎంపీపీ, సర్పంచి తీవ్రంగా గాయపడగా హన్మకొండలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు...

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

ఎస్ఎస్ తాడ్వాయి : బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి చందులాల్ తనయుడు అజ్మీరా ప్రహ్లాద్ సమక్షంలో మండలంలోని బయ్యక్కపేటకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పత్తి గోపాల్‌రెడ్డి, మల్లేష్, నీరేటి వెంకన్న, బత్తిని రమేష్‌తో పాటు పలువురు నాయకులు శుక్రవారం బీజేపీలో చేరగా వారికి భాస్కర్‌రెడ్డి పార్టీ కండువా ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మల్లెల రాంబాబు, నాయకులు జయపాల్‌రెడ్డి, సుభాష్, భూక్య శ్రీని వాస్, లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మెకు మద్దతు



అంగన్‌వాడీ కార్యకర్తలకు సంఘీభావం తెలుపుతున్న రాజేందర్

మహాముత్తారం: తమ డిమాండ్లను నెరవేర్చాలని మండలకేంద్రంలో చేపట్టిన అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె శుక్రవారం ఐదో రోజుకు చేరింది. దీక్షకు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

టేకుమట్ల: మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న అబు రాజేందర్‌రెడ్డి ప్రజా సంఘాల నాయకులు, అధికారుల వేధింపులకు మనస్తాపం చెంది బుధవారం ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందగా శుక్రవారం ఎంజీఎం మార్చురీలో ఆయన కుటుంబ సభ్యులను జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి పరామర్శించి, ఓదార్చారు. ఆయన కుటుంబాన్ని ఆదుకుంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట మండల నాయకులు ఉన్నారు.

క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలి

టేకుమట్ల(రేగొండ): క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని మండల ఎస్‌జీఎఫ్ కన్వీనర్ గుండెబోయిన ప్రతాప్ అన్నారు. శుక్రవారం మండలంలోని మడతపల్లి ఉన్నత పాఠశాలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల్లో 450 విద్యార్థులు, వివిధ పాఠశాలల నుంచి అండర్ 14 , 17 బాలబాలికల కేటగిరిలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. అలాగే మండల స్థాయి క్రీడలు అడిన అనంతరం గణపురం జోనల్ స్థాయిలో అడడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గాదె వనిత, సర్పంచ్ కుసుంబ రంజిత్, పాఠశాల చైర్మన్ సిరంగి కోటి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుల భద్రయ్య, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రధానోపాధ్యాయురాలు గాదె వనిత

ఐఎన్‌టీయూసీ ఒత్తిడి మేరకే వేతన ఒప్పందం

భూపాలపల్లి అర్బన్: 11వ వేజ్‌బోర్డులో 19 శాతం వేతన ఒప్పందం కోసం కోల్ ఇండియాపై ఐఎన్‌టీయూసీ అనేక విధాలుగా ఒత్తిడి తీసుకొచ్చిందని యూనియన్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు జోగు బుచ్చయ్య తెలిపారు. ఏరియాలోని యూనియన్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇతర కార్మిక సంఘాలు అలవెన్స్‌ను 19శాతం అగ్రిమెంట్ చేయగా ఐఎన్‌టీయూసీ మాత్రం 25శాతం అలవెన్స్‌లు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. జేబీసీసీఐ సభ్యుడిగా జనక్‌ప్రసాద్ కార్మికుల ప్రయోజనల కోరకు పోరాడినట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు వేణుగోపాల్, శ్రీనివాస్, కృష్ణ, వెంకటేష్, అశోక్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బుచ్చయ్య

మూడో రోజు కొనసాగిన ఎమ్మార్పీఎస్ దీక్షలు



దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

భూపాలపల్లి రూరల్ : ఎస్సీ వర్గీకరణ కోసం పట్టణకేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బట్టు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు శుక్రవారం మూడో రోజుకు చేరుకున్నాయి. దీక్షలను ఎంఎస్‌పీ నాయకులు గాజుల భిక్షపతి ప్రారంభించారు. బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 18 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి మాట నిలుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు పాల్గొన్నారు.

బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్‌గా నరేశ్



ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నరేశ్

చిట్యాల: బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన దూడపాక నరేశ్‌ను నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలు, బహుజన రాజ్యాధికారం సాధించేంత వరకు కలిసి పని చేస్తానని అన్నారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు పీఆర్‌ఓగా పని చేసిన నాకు పార్టీలో రాష్ట్ర కమిటీ మెంబర్‌గా బాధ్యతలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

గంజాయి సేవిస్తే పీడీ యాక్ట్ నమోదు

కాటారం: గంజాయి సేవిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పై అభినవ్ హెచ్చరించారు. మండలంలో గంజాయి సంబంధిత వ్యక్తులు, గంజాయి పాత నేరస్థులను పిలిపించి ఎస్సై కౌన్సిలింగ్ నిర్వహించారు. గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి విక్రయించిన, సేవించిన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న ఎస్సై అభినవ్

20 లీటర్ల గుడుంబా పట్టివేత

చిట్యాల: మండలంలోని పాశిగడ్డ తండ గ్రామానికి చెందిన జరుపుల సుధాకర్, ఒడితల గ్రామానికి చెందిన తాగంప విజేందర్ ముచినిపర్తి గ్రామ శివారులో అక్రమంగా గుడుంబాను ద్విచక్రవాహనంపై రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు ఎక్సైజ్ శాఖ ఎస్సై మాన్‌సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం గుడుంబాను, వాహనాన్ని స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ శాఖ సిబ్బంది రఘుపతి, విజయ్‌కుమార్, సర్దార్, అలీ పాల్గొన్నారు.



నిందితులను పట్టుకున్న ఎక్సైజ్ శాఖ ఎస్సై మాన్‌సింగ్

సర్పంచ్‌పై కేసు వెనక్కి తీసుకోవాలి

వెంకటాపురం(కె) : మండలంలోని బర్లగూడెం సర్పంచ్‌పై పెట్టిన కేసును వెనక్కి తీసుకోవాలని చిరుతపల్లి జీపీఎస్ విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. శుక్రవారం చిరుతపల్లిలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో గత 7 నెలలుగా ఒకే ఉపాధ్యాయురాలిచే విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారని అన్నారు. 51 మంది విద్యార్థులకే ఒకే ఉపాధ్యాయురాలు ఎలా బోధిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఎన్నిసార్లు ఐటీడీఏ విద్యాశాఖ అధికారి, పీఓ దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదని అన్నారు. చివరకు ఏటూరునాగారం ఐటీడీఏ ఎదుట ధర్నా చేశామన్నారు. తమ పిల్లల చదువుకోసం, మా కోసం అండగా నిలబడ్డ సర్పంచ్‌పై కే సులు పెట్టి భయభ్రాంతులకు గురి చేయాలని అధికారులు చూస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు సర్పంచ్‌పై పెట్టిన కేసును వెనక్కి తీసుకోవాలని కోరారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

- వైద్యాధికారి సుమలత
- గ్రామాల్లో వైద్యశిబిరాల ఏర్పాటు



మంగపేట: వైద్య శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న స్వప్న

ఏటూరునాగారం: సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్యాధికారి సుమలత అన్నారు. మండలంలోని రొయ్యూరు పరిధిలోని అంబేడ్కర్‌నగర్‌లో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామంలోని 56 మందిని పరీక్షించి మందులను పంపిణీ చేశామన్నారు. 12 మంది రోగులకు రక్తపరీక్షలు నిర్వహించామన్నారు. ప్రజలు దోమతెరలు వాడాలన్నారు. శిబిరంలో సులోచన పాల్గొన్నారు.

రామన్నగూడెంలో

జ్వరాలను నిర్లక్ష్యం చేయవద్దని రొయ్యూర్ వెల్‌నెస్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి సుచరిత అన్నారు. మండలంలోని రామన్నగూడెంలో వైద్యశిబిరం నిర్వహించారు. 53 మందిని పరీక్షించి మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. జైలుబాబు పాల్గొన్నారు.

ఓడవాడలో..

మండల కేంద్రంలోని ఓడవాడలో వైద్యురాలు చాముండేశ్వరి శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. 60 మందికి పరీక్షలు నిర్వహించగా మందులు పంపిణీ చేశామన్నారు. 12 మంది రక్తనమూనాలను సేకరించి పరీక్షలు చేశామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అరుణ, ఏఎన్ఎం సుజాత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మంగపేట: మండలంలోని నర్సింహాసాగర్‌లో ఆర్‌బీఎస్‌కే టీం వైద్యాధికారి స్వప్న ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామంలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించారు. వైద్యశిబిరంలో 75 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ శైలజ, ఏఎన్ఎం సారమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అకినేపల్లిమల్లారంలో..

మండలంలోని అకినేపల్లిమల్లారంలో బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి కారం నిఖిల్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి ర్యాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించారు. అనంతరం వైద్య శిబిరంలో 62 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఏడుగురు జ్వరపీడితుల నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

వాజేడు: మండల పరిధిలోని ఇప్పగూడెంలో కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. సంస్థ డైరెక్టర్ లుర్దు రాజు, స్థానిక వైద్యాధికారి మధుకర్ పాల్గొని రోగులను పరీక్షించి మందులను ఇచ్చారు. అనంతరం ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. 100 మందికి మెడికల్ కిట్లను గుమ్మడిదొడ్డి సర్పంచ్ జయలక్ష్మి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాగేంద్ర కుమారి, శేఖర్, కామేష్, హనుమంతు, స్వరూప, రమాదేవి భాస్కర్, ప్రసాద్, ఉష, ఇందిర, ప్రశాంత్. సుజల ఉన్నారు.

ఎస్ఎస్ తాడ్వాయి : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక వైద్యాధికారి రణధీర్ అన్నారు. మండలంలోని మేడారం, గంగారం ఫ్రై డే- డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో వైద్య పరీక్షలు నిర్వహించి దగ్గు, జలుబు, జ్వరంతో బాధపడుతున్న వారికి వైద్య సేవలందించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రణధీర్ మాట్లాడుతూ వర్షాకాలం నీటిని ఎక్కువ నిల్వ ఉంచితే దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. కొడిశాల పీహెచ్‌ఏసీ ఆధ్వర్యంలో డాక్టర్ పవన్‌కుమార్ పీహెచ్‌ఏసీ పరిధిలోని ఎల్బాక, పడిగాపూర్ గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, సూపర్‌వైజర్ సరస్వతి, ఏఎన్ఎం మంగ, గంగ, తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం పెంచేలా చర్యలు తీసుకోవాలి

పలిమెల : హరిత హారంలో భాగంగా గ్రామాల్లో నాటిన మొక్కలను జాగ్రత్తగా కాపాడి, పచ్చదనం పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో హరితహారంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఓ సునిత, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఈసీ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జయశంకర్ భూపాలపల్లి :
9951602872
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎ. మహేష్ (S.R) : 9505555291
కె. సుధాకర్ (ACO) : 9177258410